**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల ,వరంగల్,జగిత్యాల మంగళవారం 19 నవంబర్ 2024 పేజీలు :5 వెల : 2.00


# వేములవాడ ప్రజలపై
# సీఎం రేవంత్ వరాల జల్లు..!



**మన వార్త** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 20న వేములవాడ శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని వేములవాడ పట్టణాభివృద్ధికి వరాల జల్లు కురిపించనున్నారు. అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ముఖ్యంగా వేములవాడ రాజరాజేశ్వర క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 127.65 కోట్లు మంజూరు చేసి, ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో శ్రీ రాజరాజేశ్వర ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, భక్తులకు అవసరమైన అధునాతన సదుపాయాలకు గాను రూ. 76 కోట్లు, ఆలయం నుంచి మూలవాగు బ్రిడ్జి వరకు రోడ్ల విస్తరణకు రూ. 47.85 కోట్లు, మూలవాగు బతుకమ్మ తెప్ప నుంచి జగిత్యాల కమాన్ జంక్షన్ వరకు డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణానికి రూ. 3.8 కోట్లు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఈ పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేస్తారు. అలాగే కలెక్టరేట్ సమీపంలో నిర్మించిన ఎస్పీ కార్యాలయాన్ని వర్చువల్ ద్వారా ప్రారంభిస్తారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో వేములవాడలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు భక్తులకు దర్శనాలు నిలిపివేశారని అన్నారు.

# కొత్తగూడెం,రామగుండం ఎయిర్ పోర్టులకు
# లైన్ క్లియర్ : కోమటిరెడ్డి




**మన వార్త** కొత్తగూడెం,రామగుండం ఎయిర్ పోర్టులకు కేంద్రం నుంచి లైన్ క్లియర్ అయ్యిందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. హైదరాబాద్ - వరంగల్ రోడ్ల విస్తరణకు కేంద్రం అంగీకారం తెలిపిందన్నారు. నారపల్లి వరకు ఉన్న ఫ్లై ఓవర్ పనులు తర్వగా పూర్తి చేస్తామన్నారు కోమటిరెడ్డి. వరంగల్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. ఓరుగల్లు అభివృద్ధికి రూ. 4170 కోట్లతో పరిపాలన అనుమతులు మంజూరయ్యాయని చెప్పారు. మంచినీటి సరఫరా వ్యవస్థల నిర్మాణాలు చేపడుతామన్నారు. కేంద్రాన్ని ఒప్పించి మామునూరు ఎయిర్ పోర్టును సాధించామన్నారు కోమటిరెడ్డి. మామునూరు ఎయిర్ పోర్టు విస్తరణకు మరింత భూమి కావాలన్నారు. నవంబర్ 17న భూసేకరణకు జీవో రిలీజ్ చేశామన్నారు. ఢిల్లీ,బెంగళూరు తరహాలో మామునూరు ఎయిర్ పోర్ట్ ను డెవ్ లప్ చేస్తామన్నారు. ఇప్పటికే వరంగల్ లో మెగా టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేశామన్నారు.

# ఒకే రోజు.. ఒకే గ్రామంలో..రెండు హత్యలు...



**మన వార్త** రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం నాగిళ్ళ గ్రామంలో ఒకే రోజు రెండు హత్యలు జరగడం సంచలనంగా మారింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగిళ్ళ గ్రామానికి చెందిన బర్కము యాదయ్య (58) పది సంవత్సరాల క్రితం భార్యను గొడ్డలితో హతమార్చిన కేసులో జైలుకు వెళ్లి సంవత్సరం కిందట బయటకు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. ఆదివారం నాగిళ్ల గ్రామంలో జరిగిన శుభకార్యంలో పాల్గొనేందుకు యాదయ్య భార్య సోదరుడు యాచారం మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన గడ్డం శ్రీను (38)హాజరయ్యాడు. ఈ క్రమంలో గడ్డం శ్రీను తన బావ యాదయ్యను పరామర్శించడానికి వెళ్ళగా ఆ సమయంలో యాదయ్య బావమరిది శ్రీను పై గొడ్డలితో దాడి చేయడంతో బామ్మర్ది శ్రీను అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న శ్రీను కుటుంబీకులు బంధువులు నాగిళ్ల గ్రామానికి చేరుకొని జరిపిన దాడిలో యాదయ్య కూడా మృతి చెందినట్లు సమాచారం. ఇలా ఒకే రోజు ఒకే గ్రామంలో రెండు హత్యలు జరగడంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## స్వామివారి భక్తులకు శుభవార్త చెప్పిన టీటీడీ
# సంచలన నిర్ణయాలు ఇవే...




**మన వార్త** టీటీడీ పాలక మండలి పలు సంచలన నిర్ణయాలు తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ ప్రకటన జారీ చేసింది. సామాన్య భక్తులకు రెండు, మూడు గంటల్లోనే దర్శనం కల్పించేలా మార్పులు చేసేందుకు చర్యలు చేపట్టింది. కంపార్ట్‌మెంట్లలో భక్తులు ఇబ్బందులు పడకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించింది. టీటీడీలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వీఆర్ఎస్ లేదా ప్రభుత్వ శాఖల్లోకి బదిలీ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు టీటీడీ ఛైర్మన్ బి. ఆర్. నాయుడు ప్రకటన జారీ చేశారు. తిరుమల డంపింగ్ యార్డులోని చెత్తను మూడు నెలల్లో క్లియర్ చేయాలని టీటీడీ నిర్ణయించింది. శ్రీనివాససేతు పేరుని గరుడ వారధిగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించింది. అలిపిరిలో దేవలోక్‌కు కేటాయించిన 20 ఎకరాల భూమిని టీటీడీకి అప్పగించే విధంగా ప్రభుత్వానికి లేఖ రాయాలని బి. ఆర్. నాయుడు నిర్ణయించారు. అలాగే తిరుమల పరిసర ప్రాంతాల్లో రాజకీయాలు మాట్లాడడంపై నిషేధం విధించారు. ఈ నిబంధనలు అతిక్రమిస్తే కేసులు పెడుతామని ఆయన హెచ్చరించారు. స్థానికులకు ప్రతి నెలా మొదటి మంగళవారం శ్రీవారి దర్శనం కల్పించేలా టీటీడీ సంచలన నిర్ణయం తీసుకుంది. శ్రీవాణి ట్రస్టును రద్దు చేస్తూ టికెట్ల విక్రయం ద్వారా వచ్చే సొమ్మును టీటీడీ అకౌంట్‌లోనే జమ అయ్యేలా నిర్ణయం తీసుకుంది. స్వామివారికి చెందిన నగదును ప్రైవేట్ బ్యాంకు డిపాజిట్లు నుంచి ప్రభుత్వ బ్యాంకుల్లో జమ చేసేలా టీటీడీ పాలకమండలి నిర్ణయం తీసుకుంది. అన్నదానంలో నూతనంగా మరో ఐటమ్‌ని భక్తులకు వడ్డించాలని టీటీడీ బోర్డు నిర్ణయించింది. శ్రీవారి ప్రసాదాల్లో నాణ్యమైన నెయ్యి వినియోగించేందుకు కమిటీ ఏర్పాటు చేయాలని తీర్మానించింది. టీటీడీ ఉద్యోగులకు ఇస్తున్న బ్రహ్మోత్సవ బహుమానాన్ని రూ. 14 వేల నుంచి రూ. 15,400లకు పెంచుతూ ఆదేశాలు జారీ చేసింది. వైసీపీ హయాంలో శారద పీఠానికి కేటాయించిన భూములు రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అలాగే ఆ స్థలంలో పీఠం నిర్మించిన బిల్డింగ్‌ని కూల్చివేయాలని నిర్ణయం తీసుకుంది. టూరిజం శాఖకు కేటాయిస్తున్న 4 వేల ఎస్ఈడీ టిక్కెట్లు రద్దు చేస్తూ టీటీడీ ఛైర్మన్ బి. ఆర్. నాయుడు సంచలన నిర్ణయాలు తీసుకున్నారు.

# సబ్ రిజిస్ట్రార్ వర్సెస్ డాక్యుమెంట్ రైటర్స్




**మన వార్త** నిజామాబాద్ నగరంలోని సబ్ రిజిస్ట్రార్, డాక్యుమెంట్ రైటర్లకు మధ్య కోల్డ్ వార్ గవర్నమెంట్ ఇన్‌కంను దెబ్బతీస్తోంది. రోజూ 50కి తగ్గకుండా జరిగే రిజిస్ట్రేషన్‌లు ఈ వివాదం వల్ల ఐదుకు పడిపోయాయి. రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చేవారు డాక్యుమెంట్ రైటర్లను సంప్రదించవద్దని, నేరుగా తమ వద్దకు రావాలని జాయింట్ రిజిస్ట్రార్ సూచించగా.. అధిక లంచాలు డిమాండ్ చేస్తూ వేధిస్తున్నారని రైటర్లు ఆరోపిస్తున్నారు. డాక్యుమెంట్ రైటర్లు నాలుగురోజులుగా తమ ఆఫీసులను మూసేయడంతో రిజిస్ట్రేషన్ల మీద ప్రభావం చూపుతోంది. దీంతో ఈ పంచాదీ రిజిస్ట్రేషన్‌ల శాఖ డీఐజీ వద్దకు చేరింది. రైటర్ల ఆఫీసులు బంద్‌చాలాకాలంగా ఒకే జిల్లాలో పనిచేస్తున్న రిజిస్ట్రేషన్ ఆఫీసర్లు, సిబ్బంది అవినీతికి పాల్పడుతున్నట్టు ఆరోపణలు వచ్చాయి. దీంతో ఉమ్మడి జిల్లాలోని మొత్తం తొమ్మిది సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్లులో పని చేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం నాలుగు నెలల కిందట భారీగా బదిలీ చేసింది. అయినా అవినీతి ఆరోపణలు తగ్గలేదు. నిజామాబాద్ లో పనిచేస్తున్న జాయింట్ రిజిస్ట్రార్1 తేజావత్ కిరణ్ మూడు నెలల నుంచి లీవ్‌లో ఉన్నారు. విలువైన ఒక స్థిరాస్తి రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఒత్తిళ్ల కారణంగా ఆయన లీవ్ పై వెళ్లారన్న ప్రచారం జరుగుతోంది. ప్రతి డాక్యుమెంట్‌కు డిమాండ్ చేస్తున్నారని రైటర్లు ఆరోపిస్తుండగా .. తప్పుడు డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్ల చేయాలని ఒత్తిడి తెస్తున్నారని రామరాజు అంటున్నారు. దీంతో వివాదం ముదిరి సోమవారం నుంచి రైటర్లు ఆఫీస్‌లకు తాళాలు వేసి నిరసనకు దిగారు. దీంతో రోజుకు 50 వరకు రిజిస్ట్రేషన్లు జరిగి రూ. 2.5 కోట్ల వరకు వచ్చే ఆదాయం ఇప్పుడు రూ. 40 లక్షలకు పడిపోయింది. జాయింట్ రిజిస్ట్రార్ వేధిస్తున్నారంటూ రైటర్లు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీని కలిసి స్టాంప్స్, రిజిస్ట్రేషన్‌ల శాఖ డీఐజీ రమేష్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. వాస్తవానికి 2004లోనే డాక్యుమెంట్ రైటర్ల వ్యవస్థను గవర్నమెంట్ రద్దు చేసింది. అయినా వాళ్లు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగే పరిస్థితి లేదు. ఆఫీసుల్లో సిబ్బంది కొరత, క్లయింట్ల నుంచి మామూళ్లు వసూలు చేసి ఇస్తుండడంతో ఆఫీసర్లు కూడా పూర్తిగా రైటర్ల మీదే ఆధారపడుతున్నారు. రైటర్ల నిరసనలతో మాకేం సంబంధం లేదు. రిజిస్ట్రేషన్లు బంద్‌అయ్యాయని జరుగుతున్న ప్రచారం పూర్తిగా అబద్ధం. కొనుగోలుదారులు నేరుగా ఆఫీసుకు వచ్చి రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని అంటున్నారని స్థానిక ప్రజలు అన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# ఫ్లాట్లు ఇప్పిస్తానని
## రూ. కోట్లలో మోసం




**మన వార్త** కొంపల్లిలో ప్రీ లాంచ్ ఆఫర్ పేరుతో ఫ్లాట్లు ఇప్పిస్తానని చెప్పి ప్రజల నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసిన ఓ బిల్డర్ చేతులెత్తేశాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లిలో ప్రీ లాంచ్ ఆఫర్ల పేరుతో అపార్టు మెంట్లు కట్టిస్తామని బిల్డర్ శివరామకృష్ణ ప్రజల నుంచి రూ. కోట్లు వసూలు చేశాడు. ఒక్కో బాధితుడు రెండు, మూడు ప్లాట్లను బుక్ చేసుకుని రూ. 10 లక్షల నుంచి కోటిన్నర వరకు చెల్లించాడు. అయితే దానికి ఫైనాన్షియర్ ఎమ్మెల్యే కాలనీకి చెందిన సునీల్ కుమార్ ఆహుజా ఉన్నారు. కాగా ఫైనాన్షియర్ ఆహుజా, బిల్డర్ శివరామకృష్ణ మధ్య విబేధాలు తలెత్తాయి. దీంతో ఆ ప్రాజెక్టు మొత్తాన్ని సునీల్ కుమార్ స్వాధీనం చేసుకున్నారు. రెండేళ్లలోపు ప్లాట్లు కట్టి అప్పగిస్తామన్న శివరామకృష్ణ నాలుగేళ్లు అయినా పూర్తి చేయలేదు. కస్టమర్లకు ప్లాట్లు ఇవ్వకపోవడంతో వారంతా శివరామకృష్ణను నిలదీశారు. దీంతో తన వద్దకు వచ్చిన కొందరికి చెక్కులు ఇచ్చి పంపించారు. కాగా ఆ చెక్కులన్నీ బౌన్స్ అయ్యాయి. దీంతో కస్టమర్లు బిల్డర్ శివరామకృష్ణను నిలదీశారు. ఆయన ఫైనాన్షియర్ ప్రాజెక్టును స్వాధీనం చేసుకున్నారని చెప్పడంతో ఆదివారం బాధితులంతా ఎమ్మెల్యే కాలనీలోని ఫైనాన్షియర్ ఇంటి వద్ద ఆందోళన చేపట్టారు.

## హజ్రత్ అలీ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటు



**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**

**కుత్బుల్లాపూర్,నవంబర్,18,(మన వార్త)**

నిన్న సాయంత్రం 126 – జగద్గిరిగుట్ట డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు హజరత్ అలీ జ్ఞాపకార్థం నిర్వహించిన "ఫతేహా చెహ్లుం" సంతాప సభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను నిత్యం ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కారంలో నిరంతరం పోరాడిన సీనియర్ నాయకులు హజరత్ అలీ మరణం వారి కుటుంబ సభ్యులకే కాదు బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు. బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడూ అండగా ఉంటుంది. ఈ సందర్భంగా హజరత్ అలీ జ్ఞాపకార్థం కురాన్ లోని పవిత్ర ప్రవచనాలను ముద్రిస్తూ రూపొందించిన పోస్టర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వేణు యాదవ్, జై హింద్, సయ్యద్ రషీద్, పాషా భాయ్, సల్మాన్, షేఖ్ ఖాదర్, చంద్రశేఖర్, యాదగిరి, సయ్యద్ ముంతాజ్ అలీ, సయ్యద్ ఇంతియాజ్, సయ్యద్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని పిల్లలను అన్ని విధాలుగా ఆదుకుంటా



**నవంబర్ 18 మన వార్తా ప్రతినిధి**

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వెల్దండ మండలం చెర్కూర్ గ్రామానికి చెందిన నిలాం భాగ్యమ్మ గారు ఇటీవల అనారోగ్యంతో చనిపోయారు.ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబానికి పరామర్శించి,5,000 /- వేల రూపాయలు అందజేసి, భాగ్యమ్మ ఇద్దరు పిల్లలను విద్య, ఆరోగ్య పరంగా,అన్నివిధాలా ఆదుకుంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బీమయ్యా గౌడ్, మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,శ్రీనివాస్, మైసయ్య, లాలయ్య, ఆలీ, రాజు, రామరాజు గొడుగు యాదయ్య, రమేష్, జంగయ్య, తదితరులు ఉన్నారు.

## తెలంగాణ నాటక సమాజ సమాఖ్య మండల అధ్యక్షులుగా దర్గా శంకరయ్య



**కోయిలకొండ. నవంబర్ 18( మన వార్త ప్రతినిధి) :**

తెలంగాణ నాటక సమాజ సమాఖ్య మండల స్థాయి రంగస్థలం నాటక మండల అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కావలి దర్గా శంకరయ్యను ఆ సంఘం సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సోమవారం మండల కేంద్రమైన కోయిలకొండలో తెలంగాణ నాటక సమాజ సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సభ్యులంతా ఏకగ్రీవంగా కావలి దర్గా శంకరయ్యను ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పారుపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా సూరారం రఘుపతి,కే చెన్నయ్య , ఎం బాలయ్య, కోశాధికారిగా అంకిల్ల తోక లి రాములు, కావలి కృష్ణయ్య, ప్రచార కార్యదర్శులుగా, సలహాదారులుగా టీచర్ శంకరయ్య, రిటైర్డ్ టీచర్ నర్సింలు, ఎర్వా శ్రీను తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశం మాస్టర్ బి కిషన్ బాబు ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకోబడ్డ కావలి దర్గా శంకరయ్య మాట్లాడుతూ అంతరించిపోతున్న కలలకు జీవం పోసేందుకు మేమంతా కలిసి మా శక్తి మేరకు కృషి చేస్తామన్నారు. మండలంలో కళాకారులను తయారు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు.

## ఆరెకటికల గూడా ఫెడరేషన్తోపాటు అన్ని రకాలుగా ఆదుకోవాలి



**మహబూబ్ నగర్. నవంబర్ 18. మన వార్త ప్రతినిధి :**

బీసీ రిజర్వేషన్ ప్రత్యేక కమిషనర్ భూసాని వెంకటేశ్వరరావు కి జిల్లా ఆరెకటిక సంఘం అధ్యక్షులు ఎన్ ప్రభాకర్ ఆరెకటికల కుల గణన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయబద్ధంగా మాకు రావాల్సిన ఆర్థిక రాజకీయ విద్యా పరంగా రిజర్వేషన్లు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని. మూడు శాతం ఉన్నవారికి 10 శాతం రిజర్వేషన్ కల్పించారు. మా కన్న తక్కువగా ఉన్న వారికి అన్ని ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించారు ఆరెకటికల గూడా ఫెడరేషన్తోపాటు అన్ని రకాలుగా ఆదుకోవాలని మీ ద్వారా తెలియజేస్తున్నాము. అని వారికి మిమరాండం ఇచ్చి జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మేడమ్ కూడా ఆరె కటికల గురించి వివరించడం జరిగింది. భూసాని వెంకటేశ్వరరావు మరియు మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి మేడం కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని తెలియజేశారు.

## ప్రజావాణి యధాతతం..



**జగిత్యాల (నవంబర్ 18,మన వార్త ప్రతినిధి సాకేత)**

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఇకపై యథావిధిగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. కలెక్టరేట్ కి వచ్చి నేరుగా ఫిర్యాదులు సమర్పించాలనుకునే ఫిర్యాదుదారులు ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులు సమర్పించవచ్చని కలెక్టర్ సత్య ప్రసాద్ వెల్లడించారు.

## ఆడపిల్లలకు స్వీయ నియంత్రణ కోసం ప్రభుత్వ పాఠశాలలో వారానికి మూడు రోజులు శిక్షణ



**జగిత్యాల ,నవంబర్ 18 (మనవార్త ప్రతినిధి సాకేత)**

ఆడపిల్లలు తమకు తాము స్వీయ రక్షణకు ప్రభుత్వం కరాటే నిపుణుల పంపి ఈ రోజు నుండి విద్యార్థినులకు నైపుణ్య శిక్షణ ప్రారంభించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక ఇన్స్ట్రక్టర్ ను నియమించి విద్యార్థినులు స్వీయ రక్షణ పొందేందుకు మెళకువలు 45 రోజుల పాటు వారానికి 3 రోజుల శిక్షణను అందించనున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం వారు నియమించిన శిక్షకుల ద్వారా సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జిల్లా పరిషత్ నూతన ఉన్నత పాఠశాల మెటుపల్లి లో శిక్షకులు రాజ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమేశ్వర్. ఉపాధ్యాయులు నంబి రాజేందర్ శర్మ. విజయ్ కుమార్. శేషశయన. శ్రీధర స్వామి. సుధాకర్. మనోజ్ కుమార్. పిడి చక్రధరరావు పాల్గొన్నారు.

## ఫార్మా పేరుతో గిరిజనులపై కాంగ్రెస్ పార్టీ అరాచకం...




**-లగచర్ల రైతులకు న్యాయం చేయాలి..**

**-అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు..**

**-గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్..**

కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో గిరిజన విద్యార్థి సంఘం నాయకులను అక్రమంగా అరెస్టు చేసి కుల్కచర్ల పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇందులో భాగంగా గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల ఘటనపై గిరిజనులతో మాట్లాడటానికి వెళుతున్న నాయకులను అడ్డుకోవడం ప్రజాస్వామ్యం కాదని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎవరితోనైనా మాట్లాడవచ్చని కనీసం మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో రాక్షస పాలన చేస్తున్నారని ప్రజా ఉద్యమ నాయకులను ఎక్కడికి అక్కడ గృహనిర్బంధం చేస్తే ప్రశ్నించే నాయకులు ఎవరు ప్రజలకు అండగా ఉండవలసిన ప్రజాప్రతినిధులే వాళ్ల పాలిట యములు అవుతున్నారని కొడంగల్ లో రేవంత్ రెడ్డికి ఓటు వేసిన తప్పుకు గిరిజనులకు మంచి బుద్ధి చెబుతున్నారని రాథోడ్ శ్రీనివాస్ నాయక్ సందర్భంగా అన్నారు రేవంత్ రెడ్డి గారు స్పందించి వెంటనే గిరిజనుల పైన అక్రమంగా పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని గిరిజనుల భూమి జోలికి రావద్దని వాళ్లు కోరారు ఫార్మా పేరుతో గిరిజనులను అణగదొక్కుతున్నారని వాపోయారు కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి గిరిజనులే ప్రధాన కారణం అటువంటి గిరిజనులను ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఎక్కడికక్కడ ఇబ్బందులకు గురిచేస్తుంది ఇదే రాష్ట్ర ప్రజలంతా గమనిస్తూనే ఉన్నారు ప్రభుత్వం వెంటనే స్పందించి లగచర్ల రైతులకు న్యాయం చేయాలి లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రాథోడ్ కుల్కచర్ల మండలం అధ్యక్షులు ప్రకాష్ నాయక్, ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్ అన్నారు. లగచర్ల రైతులకు న్యాయం చేయాలని అంతవరకు న్యాయపోరాటం చేస్తామని గిరిజన విద్యార్థి సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ రాథోడ్ కుల్కచర్ల మండల అధ్యక్షులు ప్రకాష్ నాయక్ ,ప్రధాన కార్యదర్శి గణేష్ నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు అంబర్ సింగ్ నాయక్ సేవ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆర్ఎంపీల మీద దాడులు ఆపాలి..




**-గ్రామాల్లో సంతకాల సేకరణ...**

**శంకరపట్నం:నవంబర్ 18 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

గ్రామాలలో ప్రభుత్వ పరంగా గాని ప్రైవేటు పరంగా గాని క్వాలిఫైడ్ డాక్టర్లు లేరని ఆర్ఎంపీ వైద్యులే గ్రామాలలో 24 గంటలు వైద్య చికిత్స అందిస్తున్నారని,తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వారు రాష్ట్ర ఆర్ఎంపీల మీద చేస్తున్న దాడులు ఆపాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ మేరకు అన్ని గ్రామాలలో ప్రజలు సోమవారం నుండి సంతకాల సేకరణ నిర్వహిస్తున్నారు.పట్టణాల్లో ఉన్న పెద్ద పెద్ద డాక్టర్లు మాకు రాసిస్తున్న ఇంజెక్షన్లు ఆర్ఎంపీలు వేయకపోతే మా పరిస్థితి ఏమిటి.? ప్రతిరోజు పేషంటును ఆటోలో గాని బస్సులో కానీ పట్టణాలకు వెళ్లి ఇంజెక్షన్లు వేయించుకొని రావాలంటే ఆరోజు పని పోతుందని, రెక్కాడితే గాని డొక్కాడని బడుగు బలహీన బతుకులు మావి అంటున్నారు.అర్ధరాత్రి వాంతులు విరోచనాలు అయినా కాలు నొచ్చినా.. కడుపు నొచ్చినా.. మమ్మల్ని ఆదుకునేది ఆర్ఎంపీ లే అని చెబుతున్నారు.డిగ్రీ డాక్టర్లు గ్రామాలలో ఉండి సేవలు చేయక.. అంతో ఇంతో ప్రాథమిక వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలను కూడా వైద్యం చేయవద్దంటే గ్రామాలలో నివసించే పేద ప్రజల పరిస్థితి ఏంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.? మేము మనుషులం కాదా ఈ దేశ పౌరులం కాదా?అంటూ పేద ప్రజలు విలపిస్తున్నారు.గ్రామాలలో క్వాలిఫైడ్ డాక్టర్లు స్థానికంగా ఉంటూ వైద్య సేవలు అందించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించాలని ప్రభుత్వం ఆ పని చేయలేని పక్షంలో ప్రస్తుతం గ్రామాలలో నివసిస్తూ రాత్రింబవళ్లు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తున్న ఆర్ఎంపీలకు నాణ్యమైన ప్రాథమిక వైద్య సేవలు మాకు అందించే విధంగా శిక్షణ ఇప్పించాలని గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.సంతకాలు సేకరించిన ప్రతులను రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి,రాష్ట్ర గవర్నర్,జిల్లా కలెక్టర్ లను కలిసి విన్నవించుకొనున్నట్లు తెలిపారు.

## మాల మహానాడు హన్వాడ మండల అధ్యక్షుడిగా రెంట్ల తిరుపతయ్య నియామకం



**-బ్యాగరి వెంకటస్వామి స్టేట్ కో-ఆర్డినేటర్...**

**మహబూబ్ నగర్ . నవంబర్ 18. (మనవార్త ప్రతినిధి ):** జాతీయ మాలమానాడు హన్వాడ మండల అధ్యక్షుడిగా కొత్తపేట గ్రామానికి చెందిన రెడ్ల తిరుపతయ్యను నియమిస్తూ స్టేట్ కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి నియామక పత్రం అందజేశారు జిల్లా కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి స్టేట్ కోఆర్డినేటర్ బ్యాగరి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ. ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణ ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చు అంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును నిరసిస్తూ, దళితుల ఐక్యత కోసం హక్కుల సాధన కోసం జాతీయ మాలమహానాడు ఆధ్వర్యంలో అక్టోబర్ 25న మాలల మహాపాదయాత్ర పేరుతో మహాపాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ యాత్ర 16 జిల్లాల్లో మీదుగా 36 నియోజకవర్గాల నియోజకవర్గాల్లో కొనసాగుతూ మొత్తం వేయి కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగుతుంది డిసెంబర్ 1న హైదరాబాదులో నిర్వహించే మాలల మహా సంగ్రామ సభ తో ఈ యాత్ర ముగుస్తుంది కాబట్టి రాష్ట్రంలోని మాలలు అందరూ మాలలు మాల ఉపకరణాలు సోదరీ సోదరీమణులు అందరూ కూడా ఈ మాలల మహాపాదయాత్రలో పాల్గొని దిగ్విజయం చేసి హైదరాబాదులో జరిగే సభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు అనంతరం కొత్తపేట గ్రామానికి చెందిన రెంట్ల తిరుపతయ్య ను హన్వాడ మండల అధ్యక్షుడు గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు అంబేద్కర్ పూలే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేయాలని తిరుపతయ్యకు సూచించారు.గతంలో తిరుపతయ్య హన్వాడ మండల ఉపాధ్యక్షుడిగా దళితుల ఐక్యత కోసం జాతి హక్కుల సాధన కోసం ఎంతో కృషి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గండేటి చిన్న జిల్లా ఉపాధ్యక్షులు టంకర దాసు. జిల్లా కార్యదర్శులు గాజ వెంకట్రాములు, టంకర శ్రీనివాస్. జిల్లా కోశాధికారి పాల్తాటి ఆంజనేయులు. జిల్లా ప్రచార కార్యదర్శి యాదగిరి. నాయకులు గోనెల ఆనంద్. రామచంద్రయ్య. గాజ రమేష్. బెండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు స్వీయ నియంత్రణ కోసం ప్రభుత్వ పాఠశాలలో వారానికి మూడు రోజులు శిక్షణ



**జగిత్యాల ,నవంబర్ 18 (మనవార్త ప్రతినిధి సాకేత)**

ఆడపిల్లలు తమకు తాము స్వీయ రక్షణకు ప్రభుత్వం కరాటే నిపుణుల పంపి ఈ రోజు నుండి విద్యార్థినులకు నైపుణ్య శిక్షణ ప్రారంభించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఒక ఇన్స్ట్రక్టర్ ను నియమించి విద్యార్థినులు స్వీయ రక్షణ పొందేందుకు మెళకువలు 45 రోజుల పాటు వారానికి 3 రోజుల శిక్షణను అందించనున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం వారు నియమించిన శిక్షకుల ద్వారా సోమవారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో జిల్లా పరిషత్ నూతన ఉన్నత పాఠశాల మెటుపల్లి లో శిక్షకులు రాజ్ కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూమేశ్వర్. ఉపాధ్యాయులు నంబి రాజేందర్ శర్మ. విజయ్ కుమార్. శేషశయన. శ్రీధర స్వామి. సుధాకర్. మనోజ్ కుమార్. పిడి చక్రధరరావు పాల్గొన్నారు.


## బ్రాహ్మణ మహిళ ఆధ్వర్యంలో దీపోత్సవం...



**జగిత్యాల నవంబర్ 18 మన వార్తా ప్రతినిధి సాకేత**
జగిత్యాల జిల్లా కేంద్రంలో బ్రాహ్మణ మహిళా మండలి ఆధ్వర్యంలో శివాలయంలో కార్తీకదీపం ఉత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది. అందులో బ్రాహ్మణ మహిళలు చురుగ్గా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్తీక మాస దీపోత్సవం కార్యక్రమంలో హరిహరులు సమానమని నానుడి తో బ్రాహ్మణ ఐక్యత కోసం పాల్పడుతూ శివాలయంలో భజనలు అలాగే శివనామస్మరణ చేశారు. కార్తీకమాస గొప్పతనాన్ని అలాగే దీపారాధనకు ఉన్న విశిష్టతను పూజారి నుంచి తెలుసుకొని దైవకార్యంలో పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్యవర్గ సభ్యులతో పాటు మహిళలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి హామీలనీ నిలబెట్టుకోవాలి...

**-డా. తిరునహరి శేషు...**



**హనుమకొండ జిల్లా నవంబర్ 18( మనవార్త ప్రతినిధి కోడెపాక(శ్రీకాంత్):** వరంగల్ నగరాన్ని హైదరాబాద్ తరహాలో ఒక హెరిటేజ్ సిటీగా రెండవ రాజధాని నగరంగా అభివృద్ధి చేస్తామనే హామీని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరుణరి శేషు విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి వరంగల్ పర్యటన నేపథ్యంలో డాక్టర్ శేషు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగల్ నగర అభివృద్ధికి ప్రతి బడ్జెట్ లో 300 కోట్ల రూపాయలు కేటాయిస్తామని హామీ ఇచ్చి మోసం చేశారు అలాగే గత పది సంవత్సరాలలో వరంగల్ ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందలేదు కాబట్టి నగర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికతో పాటు ప్రత్యేక అభివృద్ధి నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మామునూరు ఎయిర్ పోర్ట్ భూసేకరణకు నిధులు విడుదల చేయటానికి జీవో ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేసినారు. వరంగల్ నగరానికి మాస్టర్ ప్లాన్ ఆమోదం, నగరంలో పేదలకు పదివేల ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, అండర్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు, స్మార్ట్ సిటీ పనులను వేగంగా పూర్తి చేయటం, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పూర్తి చేయటం, కాజీపేట రైల్వే డివిజన్, శిల్పారామం, కాకతీయ మ్యూజియం ఏర్పాటు, సైనిక్ స్కూల్, భద్రకాళి కారిడార్, రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు తోపాటు ఐటీ, ఫార్మా పరిశ్రమల ఏర్పాటుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేసి వరంగల్ నగరాన్ని రాష్ట్రానికి రెండవ రాజధాని తరహాలో అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పిట్టల బస్తిలో కమ్యూనిటీ హాల్ స్కూల్ భవనం ప్రారంభించిన

**-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు..**



**కూకట్పల్లి ,నవంబర్ 18 (మన వార్త ప్రతినిధి రమేష్)**
కూకట్ పల్లి నియోజక వర్గంలోని ఫతేనగర్ డివిజన్ పిట్టల బస్తీలో స్థానిక కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్ తో కలిసి కమ్యూనిటీ హాల్ స్కూల్ భవనాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రారంభించారు. అనంతరం పిట్టల బస్తిలోనీ సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో డివిజన్లో అనేక అభివృద్ధి పనులు జరిగాయని అందులో భాగంగానే ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు పడుతున్న ప్రజల కోసం కమ్యూనిటీ హాల్, సరైన పాఠశాల భవనం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిన వెంటనే కమ్యూనిటీ హాల్ పాఠశాల భవనానికి శంకుస్థాపనలు చేసి పనులు చేపట్టామన్నారు. స్థానిక కాలనీవాసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్ పాఠశాల భవనాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. ప్రజలకు మంచినీటి సమస్య డ్రైనేజీ సమస్య రోడ్డు సమస్యలు లేకుండా అధికారులు దృష్టి సారించి వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, రాములు, జయమ్మ, రాము, కీర్తి, అధికారులు డిఈ శంకర్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల వారోత్సవాలు పాల్గొన్న...

**-నిజాంపేట్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి.....**



**నిజాంపేట్, నవంబర్ 18, (మన వార్త ప్రతినిధి రాజు)**
గండి మైసమ్మ రోడ్ కైసర్ నగర్ క్రాస్ రోడ్ వద్ద ప్రభుత్వ బాలుర ప్రత్యేక సదనం(గవర్నమెంట్ స్పెషల్ హోం ఫర్ బాయ్స్ హైదరాబాద్)(డిపార్ట్మెంట్ ఆఫ్ జువెనైల్ వెల్ఫేర్ కరెక్షనల్ సర్వీసెస్ మరియు వెల్ఫేర్ ఆఫ్ స్ట్రీట్ చిల్డ్రన్ హైదరాబాద్) లో బాలల దినోత్సవం పురస్కరించుకొని ఏర్పాటు చేసిన బాలల హక్కుల వారోత్సవాలు కార్యక్రమంలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది..ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ సుకృత,సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి,ఆంజనేయ, వర్మ,భాస్కర్ చారి,మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పూడూరు కేజీబీవీ హాస్టల్ లో లెక్చలర్లను వెంటనే ఏర్పాటు చేయాలని



వికారాబాద్ జిల్లా పూడూరు మండలం కేజీబీవీ హాస్టల్లో ఇంటర్మీడియట్ చదివే విద్యార్థులకు లెక్చరర్స్ లేక గత 6 నెలల నుండి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు కేవలం తెలుగు జువలజీ చెప్పే లెక్చర్ లు మాత్రమే ఉన్నారు హాస్టల్లో ఉంటే బాగా చదువుతారని పెద తల్లిదండ్రులు కేజీబీవి హాస్టల్ లో వేస్తే అక్కడ ఇంగ్లీష్,కెమిస్ట్రీ ఫిజిక్స్ మ్యాథ్స్ సబ్జెక్టులు బోధించే లెక్చరర్ లు లేక విద్యార్థులు మేము ఎలా చదవాలి మేము ఎలా పాస్ అయితామని బాధ పడుతూ విద్యార్థులు ఎంతో ఇబ్బందులు పడుతున్న పరిస్థితి కేజీబీవీ పూడూరు హాస్టల్లో జరుగుతా ఉంది స్థానిక ప్రిన్సిపాల్ అడిగిన వన్ వీక్ లో వస్తారు అని అనేక సార్లు ప్రిన్సిపాల్ గారు విద్యార్థులను మభ్యపెడుతూ తల్లిదండ్రులను మభ్యపెడుతూ అకాడమిక్ ఇయర్ నుండి అలానే చెప్తూ వస్తుంది కానీ ఇంతవరకు డీఈఓ గానీ డిజిసిఓ గాని పట్టించుకోని పరిస్థితి ఉంది విద్యార్థులు చాలా ఇబ్బందుల గురి అవుతున్నారు అక్కడున్నటువంటి స్టాప్ ప్రిన్సిపాల్ ను అడిగిన మీరు ముందు ఫస్ట్ ర్యాంకు తెచ్చుకోండి స్టేట్లో తర్వాత టీచ.

## రాజన్న దర్శనానికి వస్తున్న రాష్ట్ర సీఎం, మాజీ సర్పంచ్లపై కరుణ చూపాలి



**-పరమశివుడి సాక్షిగా ప్రమాణం చేసి సర్పంచ్లకు రావలసిన బిల్లులపై హామీ ఇవ్వాలని డిమాండ్..**
**-వేములవాడ రాజన్నకు ప్రత్యేక కోడె మోక్కులు చెల్లించిన మాజీ సర్పంచులు..**

**వేములవాడ నవంబర్ 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బకి ప్రవీణ్ )**
వేములవాడ రాజన్న దర్శనానికి వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మనస్సును మార్చి ఆ దేవదేవుడి మహిమలతో మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా సీఎం చర్యలు తీసుకోవాలని ఆకాంక్షిస్తూ పరమశివుడికి ఎంతో ఇష్టమైన కోడె మెక్కులు చెల్లించి తమ నిరసన వ్యక్తం చేశారు. సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో జిల్లా తాజా మాజీ సర్పంచ్ల జేఏసీ ఆధ్వర్యంలో రాజన్న ఆలయంలో ప్రత్యేక కోడె మోక్కులు చెల్లించారు. అనంతరం జిల్లా జేఏసీ అధ్యక్షులు అక్కనపల్లి కరుణాకర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో దేవుల్లపై ప్రమాణం చేసిన సీఎం రేవంత్ రెడ్డి రాజన్న సాక్షిగా సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులపై ప్రమాణం చేసి విడుదల చేయాలని లేకుంటే స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా వున్న 254 సర్పంచ్లు గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన రైతు వేదిక, స్మశానవాటిక, డపింగ్ యార్డ్, క్రీడాప్రాంగణము, గ్రామపంచాయితి భవనము, పల్లెప్రకృతి వనము, హైమాక్స్ లైట్స్, మనఊరు మనబడి, గ్రామ అభివృద్ధికి గ్రామ పంచాయితి నిధులతో, ఇలా చెప్పుకుంటుపోతే మరి ఎన్నో అభివృద్ధి పనులు వేసి, అధికారులచే యం.బి. రికార్డు చేసి పెట్టడం జరిగిందన్నారు. దాదాపు 2 సంవత్సరముల కాలములో రాకపోవడంతో సర్పంచ్లకు రావలసిన బిల్లులు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో మంది సర్పంచ్లు గతంతో అత్మహత్యలు చేసుకున్నారని వాపోయారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడి 11 నెలలు గడుస్తున్న సర్పంచ్ల పెండింగ్ బిల్లులు గురించి ప్రభుత్వం స్పందించకపోడం చాలా భాదకరం అన్నారు. ఇప్పటికైన సర్పంచ్లకు రావలసిన పెండింగ్ బిల్లులు, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మనస్సు మార్చాలని సర్పంచ్లపై కరుణచూపెలా స్వామివారి ఆశీస్సులు వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేసి సర్పంచ్ల యొక్క అత్మహత్యలు జరుగకుండ చూడలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు బొజ్జం మల్లేశం, కార్యదర్శి గున్నాల లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి తాడెపు ఎల్లం, వెంకట నరసింహారెడ్డి, చీట్నేని శ్రీనివాసరావు, పిట్ల సతీష్, ముక్క శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## యాంటి ర్యాగింగ్ అవగాహన కల్పించిన జిల్లా ఎస్పీ డి జానకి ఐపీఎస్




**మహబూబ్ నగర్. నవంబర్ 18. (మన వార్త ప్రతినిధి ):**
గవర్నమెంట్ మెడికల్ కళాశాల విద్యార్థులకు యాంటి ర్యాగింగ్ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ డి. జానకి ఐపీఎస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ర్యాగింగ్కు సంబంధించిన చట్టాలు, దాని పర్యవసానాలు, బాధితులకు అందుబాటులో ఉన్న రక్షణ మార్గాలు గురించి అవగాహన కల్పించడానికి ఏర్పాటు చేయబడింది. ఈ సందర్భగా ఎస్పీ మాట్లాడుతూ.ర్యాగింగ్ వల్ల విద్యార్థుల శారీరక మరియు మానసిక ఆరోగ్యం ఎలా ప్రభావితమవుతుందో వివరించారు. ర్యాగింగ్ కేవలం వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా, విద్యా వ్యవస్థ మొత్తం మీద ప్రతికూల ప్రభావం చూపుతుందని ఆమె అన్నారు. ర్యాగింగ్ అనేది కఠినమైన నేరంగా పరిగణించబడుతుంది. బాధితులు న్యాయ సహాయం పొందేందుకు పోలీసు శాఖ, విద్యాసంస్థలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ర్యాగింగ్ చేసినవారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని, శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ర్యాగింగ్కు గురయినప్పుడు వెంటనే ప్రిన్సిపాల్ లేదా యాంటీ ర్యాగింగ్ కమిటీలకు సమాచారం ఇవ్వాలని, పోలీసు హెల్ప్లైన్ లేదా మహిళా హెల్ప్లైన్ నంబర్లను ఉపయోగించాలని, రహస్యంగా తమ సమస్యను వెల్లడించడానికి పోలీసులు అందించిన మాధ్యమాలను వినియోగించుకోవాలని తెలిపారు. కళాశాల యాజమాన్యం ప్రతి విద్యార్థి భద్రతకు సంబంధించి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని, యాంటి ర్యాగింగ్ కమిటీలు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా, ర్యాగింగ్ నిర్మూలనలో అందరి సహకారం అవసరమని, విద్యార్థులు ఒకరిపై మరొకరు స్నేహ పూర్వకంగా ఉండాలని చెప్పారు. అనంతరం యాంటి ర్యాగింగ్ పోస్టర్లను కళాశాల యాజమాన్యం, విద్యార్థులతో కలిసి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల డైరెక్టర్ రమేష్, వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ రామా దేవి, అధ్యాపకులు, రూరల్ సీఐ గాంధీ, మరియు ఇతర పోలీసులు అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన బిడ్డల కోసం ఎన్నిసార్లైన జైలుకెళ్లడానికి సిద్ధం



**నవంబర్ 18 న్యూస్ మన వార్త ప్రతినిధి**
కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ లగచర్ల గ్రామంలో గిరిజనులను అన్యాయంగా అక్రమంగా కేసులు వేసి ముప్పు తిప్పలు పెడుతున్నారని కాంగ్రెస్ పాలన రాక్షస పాలన గా తలపిస్తుందని ఫార్మ భూసేకరణలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని పరిశీలించేందుకు ఈరోజు జాతీయ ఎస్టీ కమిషనర్ జాలోతు హుస్సేన్ లగచర్లలో పర్యటించనున్నారు. ఈ సందర్భంలో ఎస్టీ కమిషనర్ హుస్సేన్ ను కలవకుండా కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ తో పాటు స్థానిక నాయకులను ముందస్తుగా కడ్తాల్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు అన్యాయం చేస్తుందని దీనిని సహించేది లేదని లగచర్ల గిరిజనులకు అన్యాయం జరుగుతుంటే కళ్ళారా చూస్తూ ఊరుకోలేమని, న్యాయం కోసం ఎస్టీ కమిషనర్ను కలవడానికి బయలుదేరిన తమను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని తెలిపారు. తన జాతి గిరిజనుల కోసం పోరాడుతుంటే రేవంత్ సర్కార్ అక్రమంగా కేసులు పెడుతుంటే చూస్తూ ఊరుకోలేమని తెలిపారు. అలాగే తన జాతి జనులు బాగోగుల కోసం ఎన్నిసార్లైనా జైలుకి వెళ్ళడానికి సిద్ధమని హెచ్చరించారు. ఇప్పటికైనా రేవంత్ సర్కార్ అక్రమంగా అరెస్టు చేసిన గిరిజనులను వెంటనే విడుదల చేసి వారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్. మాజీ సర్పంచ్ హరిచంద్. నాయక్ మాజీ ఉప సర్పంచ్ శారదా పండు. నాయకులు శ్రీను.మహేష్.అంజి శ్రీకాంత్.రాజు.జగన్.రాజేష్. భీమన్. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మీసాల ఎల్లేష్ ఎన్నిక



**-దళిత జర్నలిస్ట్ ల హక్కుల కొరకు కృషి చేస్తా...**
**-సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలి..**
**-తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు..**

**మల్కాజ్గిరి నవంబర్ 18 మన వార్త ప్రతినిధి అంతోని :** డిసెంబర్ 10న ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరిగే దళిత జర్నలిస్ట్ ల మహాధర్నాను జయప్రదం చేయాలని, దళిత జర్నలిస్ట్ ఫోరం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్ అన్నారు. ఆదివారం హైదరాబాదులోని ఫోరం రాష్ట్ర కార్యవర్గ సమావేశం అనంతరం, దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కంటోన్మెంట్ రిపోర్టర్ మీసాల ఎల్లేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దళిత జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజు లు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాశపోగు జాన్ మాట్లాడుతూ... దళిత జర్నలిస్టుల ఐక్యత కొరకు, వారి హక్కుల కోసం పోరాటం చేయాలని తెలిపారు. మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ... రాష్ట్ర సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్టు లకు ప్రాధాన్యత కల్పించాలని, దళిత జర్నలిస్ట్ ల హక్కుల కొరకు పోరాటం చేస్తానని తెలిపారు, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించిన ఫోరం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు కాశపోగు జాన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు డేవిడ్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డేవిడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెద్దిగారి స్వామి, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్టులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## ఏపుగా పెరిగి ఎక్కువ కొమ్మలు కలిగి ఉండేది గంగా కావేరి సీడ్స్

**లక్షెటిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)**
నవంబర్ 18: మంచిర్యాల జిల్లాలో చెన్నూరు మండలంలోని మహంకాళివాడ గ్రామంలోని మానూశెట్టి శంకర్ పంట సేను లో గంగా కావేరి సీడ్స్ వారి సూపర్ బోల్ ఫ్లష్ పై క్షేత్ర స్థాయిలో పరిశీలిన నిర్వహించారు. ఈ కార్యక్రమంకి కంపెనీ ప్రతినిధి సేల్స్ ఆఫీసర్ ఎస్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో చుట్టూ పక్కల గ్రామాలోని 132 మంది రైతులతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గంగా కావేరి సీడ్స్ ప్రై లిమిటెడ్ వారి జీ కె సూపర్ బోల్ ఫ్లష్ అనే రకం ఏపుగా పెరిగి ఎక్కువ కొమ్మలు కలిగి వుండి,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో రసం పీల్చు పురుగుల నుండి సమర్ధ వంతముగా తట్టుకోనే శక్తితో,ప్రతి కూల పరిస్థితిలోను తట్టుకోని మరల మరలా గూడపూత కాయలు వచ్చే లక్షణాలు కల్గివుంటుంది,వర్షా ధారము,నీటీపారుదల క్రింద సాగుకు అనువైనది,పెద్ద పెద్ద కాయలతో చిక్కటి కాపుతో వుండటం వల్ల ప్రతి తియడం సులువు,ఇలా వుండటం వల్ల రైతులకు ఎక్కువ లాభం అని తెలిపారు. అంతేకాకుండా క్షేత్రశాల ప్రదర్శనకు వచ్చిన రైతులు చాలా బాగుంది మా సీడ్స్ రకం మాకు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డీలర్స్ కీర్తన్,అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ముష్కం



**వేములవాడ నవంబర్ 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** వేములవాడ: రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు గుడిసె శంకరన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పొన్నం సత్యం, కొట్టే గంగాసాగర్, గుడిసె రాజేంద్రప్రసాద్ అధ్వర్యంలో సోమవారం వట్టెంల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా రూరల్ మండల ఇంచార్జి ముష్కం శ్రీనివాస్ ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గం ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ముష్కం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు,ప్రజా పాలన ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలపై ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు.ముష్కం శ్రీనివాస్ తో పాటుగా కాసర్ల ఆనంద్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## బోడుప్పల్ లో నేడు విద్యుత్ అంతరాయం



**మేడిపల్లి, నవంబర్ 18, మన వార్త** విద్యుత్ ఫీడర్ మరమ్మత్తుల దృష్ట్యా 19వ తారీఖు మంగళవారం రోజున పలు కాలనీలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి పత్రికా ప్రకటనలో తెలిపారు. బోడుప్పల్ సబ్ స్టేషన్ పరిధి లోని ఈస్ట్ బాలాజీ హిల్స్, బాలాజీ హిల్స్, వెస్ట్ బాలాజీ హిల్స్, పద్మావతి కాలనీ, అయ్యప్ప స్వామి టెంపుల్ ఏరియా, శ్రీనివాస కాలనీ, రోహిత్ సాయి డెవలపర్స్ అపార్ట్మెంట్ కాలనీ లలో ఉదయం 11.00 గంటల నుండి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ప్రజలు సహకరించవలసిందిగా విద్యుత్ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## ఎల్లాపూర్ గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వ నమోదు



**హనన్ వర్ధి నవంబర్ 18(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 65వ డివిజన్ ఎల్లాపూర్ గ్రామంలో సోమవారం రోజు బీసీ హక్కులనేత నేదనూరి రాజమౌళి ఆధ్వర్యంలో ఎర్ర శ్యాంసుందర్, ఎర్ర భాస్కర్, మర్రి శ్రీనివాస్ లు కాంగ్రెస్ పార్టీ నుండి భారత కమ్యూనిస్టు పార్టీలో చేరి సిపిఐ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని డిసెంబర్ 26 కు శతాబ్ది ఉత్సవాలకు సన్నద్ధమవుతున్న తరుణంలో బడుగు,బలహీన వర్గాల,దళిత,బహుజనులకోసం చేస్తున్న పోరాటాలకు ఆకర్షితులమై భారత కమ్యూనిస్టు పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా నేదునూరి రాజమౌళి వారిని సిపిఐ పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర శ్యాంసుందర్, ఎర్ర భాస్కర్ ,మర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారయణ



**ఇల్లంతకుంట నవంబర్: 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం జంగారెడ్డి పల్లె గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తుంకుంట్ల శ్రీలత-నరేందర్ రెడ్డి.సోదరుడు సురేందర్ రెడ్డి.కూతురు వివాహ వేడుకలకు మానకొండూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి



**- అవకతవకలకు పాల్పడితే ఉపేక్షించం...**

**- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి...**

**శాయంపేట నవంబర్ 18 ( మన వార్త )** వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి సూచించారు.మండలంలోని మైలారం, జోగంపల్లి గ్రామాలలోని కొనుగోలు కేంద్రాలను ముఖ్య నాయకులతో కలిసి సోమవారం బుచ్చిరెడ్డి పరిశీలించారు. ఈ క్రమంలో వరి ధాన్యాన్ని పరిశీలించి, రైతులతో మాట్లాడారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ముఖ్యమని అన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు సేవా దృక్పథంతో పారదర్శకంగా పనిచేయాలని అన్నారు. అవకతవకలకు పాల్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి కఠిన చర్యలు తీసుకునే విధంగా చూస్తామని హెచ్చరించారు. మండల రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారపల్లి బుజ్జన్న, మాజీ చైర్మన్ పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు దుబాసి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం కేటాయించేందుకు కృషి చేయాలి



**-సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ నేతలు పురుమల్ల శ్రీనివాస్, వహజుద్దీన్ కు వెలిచాల సాధన సమితి నేతల వినతి...**

**కరీంనగర్ నవంబర్ 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** ప్రజాసేవయే పరమావధిగా తుది శ్వాస విడిచే వరకు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసిన మహోన్నత నేత, ప్రముఖ తెలంగాణ ఉద్యమకారులు, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత వెలిచాల జగపతిరావు విగ్రహం కరీంనగర్ లో ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించేలా సహకరించాలని కోరుతూ సోమవారం సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమళ్ళ శ్రీనివాస్, కాంగ్రెస్ నేత వహజుద్దీన్ కు వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు డైరెక్టర్ చిందం శ్రీనివాస్ వినతిపత్రాలు అందజేశారు. అలాగే స్మార్ట్ సిటీ లో భాగంగా నిర్మించిన కరీంనగర్ లోని మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టేలా కృషి చేయాలని కోరారు. పేదల పెన్నిధిగా ప్రజల మన్ననలు పొందిన మహా నాయకుడు జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు 20 గుంటల స్థలం, మానేరు రివర్ ఫ్రంట్ కు ఆ మహానేత పేరు పెట్టేలా తమ వంతు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆ కార్యం నెరవేర్చేలా చూస్తామని వారు పేర్కొన్నారు. జగపతిరావు రెండుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా పనిచేశారని, ఎంతోమంది పేదలకు ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాల కల్పనకు ఎంతో కృషి చేసిన మహానేత అని వెలిచాల సాధన సమితి నాయకులు పేర్కొన్నారు. జగపతిరావు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో కరీంనగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే ఆదర్శంగా కరీంనగర్ ను తీర్చిదిద్దారని తెలిపారు. కవిగా, రచయితగా, ఫ్రీలాన్స్ జర్నలిస్టుగా, గతంలో మూడు విశ్వవిద్యాలయాలకు సెనేట్ మెంబర్గా పనిచేసి ఎంతో ఖ్యాతి గడించారని పేర్కొన్నారు. అంత గొప్ప నేత సేవలను ప్రజలు స్మరించుకోవడానికి గుర్తుగా కరీంనగర్లో జగపతిరావు విగ్రహం ఏర్పాటుకు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా పరిధిలో 20 గుంటల స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో జగపతిరావు ప్రజా బంధు, టైగర్ అనే పేరును సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు మరి కొంత గడువు తీసుకొని పారదర్శకంగా చేపట్టాలని ప్రభుత్వానికి విన్నపము



**-పోలాస నరేందర్ మాజీ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం..**

**వేములవాడ నవంబర్ 18 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )** రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6 వ తేది నుండి 26 వ తేది వరకు తెలంగాణ ప్రజల సామాజిక,ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ మరియు కుల తదితర వివరాలను సేకరించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఈ నెల 6 వ తేది నుండి ప్రారంభించడం జరిగింది.ఇట్టి సమగ్ర ఇంటింటి కుల సర్వే ను ఈ నెల 26 లోపున పూర్తి చేయాలన్న ఉద్దేశ్యం తో గడువును విధించి,సమగ్ర సర్వేను కొనసాగించుచుండెను.కుటుంబ సమగ్ర సర్వే ప్రశ్నావళిలో సుమారు 75 ప్రశ్నలుండగా,ఇందులో 56 ప్రధాన ప్రశ్నలు ,మిగతావి ఇతర ప్రశ్నలు ఉండడం వలన ప్రశ్నావళిలో చూపిన వాటన్నింటికీ వివరాలను సమగ్రంగా సెకరించుటకు చాల సమయం పట్టు చుండెను.అంతే కాకుండా ఇంటింటా కుటుంబ వివరాలను సేకరించే సంబంధిత అధికారులు ఎప్పుడు, ఏ సమయానికి వస్తారో తెలియక ఇంటి యజమానులు ఉద్యోగరీత్యా,వ్యాపారరిత్యా, వ్యవసాయరిత్యా,మరియు ఇతర పనులు చేసుకొనేవారు ఇంటిలో అందుబాటులో ఉండకపోవడం వంటివి అక్కడక్కడ జరుగుచుండెను.ప్రభుత్వం విధించిన గడువు లోపుననే సర్వే పూర్తి చేయాలన్న ఉద్దేశ్యం సరైంది కాదని అభిప్రాయపడుచున్నాను.కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్వహిస్తున్న సమగ్ర సర్వే ఆశించిన ఫలితాలను సాధించాలని కోరుకుంటున్నాను.ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటా కుటుంబ కులగణ న సర్వే పైన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కుల సంఘాలు రాజకీయాలకు అతీతంగా ఎదురుచూస్తున్నాయి.అలాగే త్వరలో భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టనున్న సమగ్ర జనగణన సర్వేలో, కులగణన సర్వే కూడ చేపట్టాలని భారత ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

## పత్తి దళారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలి



**శాయంపేట నవంబర్ 18 (మన వార్త)** శాయంపేట మండలం కేంద్రంగా పత్తి దుకాణాలు ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిన పత్తిని కొంతమంది దళారులు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, అక్రమ కాంటాలు పెడుతూ, తక్కువ ధరకు ప్రత్తిని కొనుగోలు చేస్తూ రైతులను మోసం చేస్తున్నారని బహుజన సంక్షేమ సంఘం (బిఎస్ఎస్) ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ పరకాల వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న)కి వినతి పత్రం ద్వారా తెలియజేశారు.ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ శాయంపేట మండల కేంద్రంలో పత్తి కొనుగోలు దళారులు రైతులు ఆరుకాలం కష్టపడి ఎండనక వాననక శ్రమించి పండించిన పంటను అమ్ముకుందామని అనుకుంటే ఈ దళారులు రైతులను మభ్యపెడుతూ రైతులను మోసం చేస్తున్నారని వాపోయారు.రైతులు అప్పులు తెచ్చుకొని పెట్టుబడి పెట్టి పంటలు పండిస్తే రైతులను దళారులు తూకంలో మోసం చేస్తున్నారని, పెట్టిన పెట్టుబడి కూడా చేతికి రాకుండా వారిని ఆర్థికంగా నష్టపరుస్తున్నారని తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన 7121 రూపాయల ధర కంటే 5800 నుండి 6200 తక్కువ ధరకు రైతు దగ్గర నుంచి పత్తిని కొనుగోలు చేస్తున్నారని, వారిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిపారు. దళారుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా ప్రభుత్వ నిబంధనలు వారికి అవసరం లేదన్నట్టుగా ప్రవర్తిస్తున్నారని వివరించారు. రైతు రాజు కావాలని ప్రభుత్వాలు ప్రయత్నిస్తుంటే, ఇలాంటి దళారులు రైతులను ఎలా మోసం చేయాలో పనిగట్టుకుని ఉన్నాయని వైస్ చైర్మన్ కి తెలిపారు. కాంట వేసే సమయంలో ప్రతి క్వింటాకు రెండు నుంచి ఐదు కిలోల వరకు తరుగు తీస్తున్నారని ఇది మంచి పరిణామం కాదని ఆ రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అని అన్నారు.తక్షణమే ఈ విషయంపై స్పందించి, ఈ దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతులను అదుకోవాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ విషయంపై వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్ (బుజ్జన్న) సానుకూలంగా స్పందించారని సుమన్ తెలిపారు.

## న్యూ మిలీనియం స్కూల్ లో తనిఖీ..



**జమ్మికుంట, నవంబర్ 18( మన వార్త):** న్యూ మిలీనియం స్కూల్ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని,స్కూల్ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని న్యూ మిలీనియం స్కూల్ పై విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గతంలో స్థానిక ఎంఈఓ కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఎంఈఓ స్కూల్ ను తనిఖీలు నిర్వహించారు.విద్యార్థి సంఘాల నాయకులు ఈ తనిఖీలలో పాల్గొన్నారు. తనిఖీలలో భాగంగా ఎం ఈ ఓ కు సరైన పత్రాలు చూపించలేదని విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు.పాఠశాలలో ఉండాల్సిన కనీస మౌలిక సదుపాయాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను ఒక చోట నుండి మరొక చోటికి తరలించారని, స్కూల్ షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా మిలీనియం స్కూల్లో ఐఐటి నీట్ ఫౌండేషన్ పేరిట వేలాది రూపాయలు దండుకుంటు విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఐఐటి ఫౌండేషన్ కి అసలు పర్మిషన్ లేదు. ఆ స్కూల్లో బాస్ స్కీం విద్యార్థులు ఉన్నప్పటికిని ఒకే హాస్టల్ ఒకే స్కూల్ బిల్డింగ్ లో విద్యను బొదిస్తున్నారని,న్యూ మిలీనియం స్కూల్ పైన ఉన్నతాధికారులు శాఖపరమైన చర్యలు తీసుకొని, స్కూల్ రిజిస్ట్రేషన్ రద్దుచేసి పిల్లలందరికీ న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు ఎండి సంజు, అమ్మ వెంకటేష్ యాదవ్ , గట్టు సాయిరాం , బత్తుల రాజు, కరంకొండ శ్రావణ్ కుమార్, చెల్పూర్ రాములు ,కొత్త గణపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయ జీర్ణోద్ధరణ



**శంకరపట్నం:నవంబర్ 18 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో పురాతనమైన వేణుగోపాలస్వామి ఆలయ జీర్ణోద్ధరణ కార్యక్రమం వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించారు.పురాతనమైన వేణుగోపాల స్వామి పునర్నిర్మాణం కోసం దాతల సహకారంతో ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ప్రభుత్వం రూ..50 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఆలయ పునర్నిర్మాణం కొరకు ధర్మపురి వేద పండితులు శ్రీశ్రీ మధు శంకరశర్మ, మధు మహాదేవ శర్మ ల ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ఆవరణలో జీర్ణోద్ధరణ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి భక్తులు గ్రామస్తులు హాజరయ్యారు.

## జోనల్ క్రీడల్లో హుజురాబాద్ గురుకుల విద్యార్థులు క్రీడాకారులో ప్రతిభ..



**హుజూరాబాద్, నవంబర్ 18( మన వార్త):** సిరిసిల్లా 'కరీంనగర్ మెదక్ జిల్లాల పరిధిలో 10 జోనల్ మీట్లో హుజురాబంద్ సాంఘిక సంక్షేమ గురుకుల క్రీడాకారులు సత్తా చాటారు. మెదక్ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలఈ నెల 11 నుండి 14 వరకు 43 గురుకులుకు చెందిన 1100 మంది విద్యార్థినిలకు కోకో, కబడ్డీ, షాట్ పుట్, టెన్నికెట్ నిర్వహించారు. ఈ పోటీలలో హుజురాబాద్ గురుకుల క్రీడాకారులు 100, 200 మీటర్ల రన్నింగ్, డిస్కస్ త్రో లో మొదటి స్థానం ఎన్ సిరి. అండర్ 14 కబడ్డీ మొదటి స్థానం అండర్ 14 వాలీబాల్ రెండవ స్థానం, ఓవరాల్ చాంపియన్షిప్ హుజురాబాద్ విద్యార్థులు మొదటి విజేతలుగా ప్రభంజనం సృష్టించారు. కళాశాల ప్రిన్సిపల్ ఇందిరా, మేట్లుండు. పీడీ, పీఈటిలుగా స్వరూప, నిరోషా పాల్గొన్నారు. అత్యంత ప్రతిభ కనబరించిన హుజురాబాద్ గురుకుల విద్యార్థినీలను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## దళిత సాధన సమితి లబ్ధిదారులు ముందస్తు అరెస్టు..




**జమ్మికుంట, నవంబర్ 18( మన వార్త):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్, కరీంనగర్ కు వస్తున్న సందర్భంగా దళిత సాధన సమితి లబ్ధిదారులను జమ్మికుంట పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. దళిత బంధు రెండవ విడత నిధులు మంజూరు చేసేవరకు ఉద్యమిస్తామని,అరెస్టులతో ఆపలేరని దళిత సాధన సమితి లబ్ధిదారులు తెలిపారు. అరెస్టు అయిన వారిలో కొలువురు సురేష్, మంద రాజేష్, బండారు ప్రశాంత్, కొలిపాక రక్షిత్, ఆరేపల్లి సంపత్, పాతకాల సురేష్, పాతకాల రమేష్ తదితరులు వున్నారు.

## ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు



**హనుమకొండ నవంబర్ 18(మన వార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ జిల్లా పర్యటన సందర్భంగా బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రం ప్రాంగణంలో ఇందిరా మహిళా శక్తి సభ ఏర్పాట్లను మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కొండ సురేఖ ,ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి తో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, పర్యాటక శాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ , కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితర అధికారులు పాల్గొన్నారు.

## యాంటీ మైక్రో బయల్ రెసిస్టెన్స్ పై అవగాహన..



**జమ్మికుంట, నవంబర్ 18( మన వార్త):** హుజురాబాద్ డివిజన్ పరిధిలోని వావిలాల, ఇల్లంతకుంట, చెల్పూరు, వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సూపర్వైజర్స్ మరియు ఏఎన్ఎం లకు సామాజిక ఆరోగ్య కేంద్రం జమ్మికుంట లో గురించి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ( ఏ ఆర్ ఎం) కార్యక్రమం నవంబర్ 18 తేదీ నుండి 24 వరకు ఉంటుందని తెలిపారు. ఈ సంవత్సరం కూడా ఈనెల 18న తేదీ నుండి 24వ తేదీ వరకు ఈ వీక్ క్యాంపెయిన్ లో మితిమీరిన యాంటీబయాటిక్స్ వాడడం వల్ల జరిగే దుష్ప్రభావాలు గురించి వైద్య సిబ్బంది ప్రజలకు వివరించి అవగాహన కల్పించాలని సూచించారు. బ్యాక్టీరియా వైరస్ లు శిలీంద్రాలు కాలక్రమంలో మారుతుంటాయి కావున అనవసరంగా ఆంటీ బయోటిక్స్ వాడొద్దని గ్రామాలలో సరైన శిక్షణలేని వారిని సంప్రదించవద్దని అర్హత ఉన్న వైద్యుడు సూచించిన మందులు మాత్రమే వాడాలని ప్రభుత్వ ఆసుపత్రులను సద్వినియోగం చేసుకోనేలా ప్రజలకు వివరించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు ,సివిల్ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ ప్రణీత గైనకాలజిస్ట్, శ్యామల కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ అరుణ, సదానందం ,విజయ మరియు ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల వితరణ



**ఇల్లంతకుంట నవంబర్: 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని జంగం రెడ్డి పల్లె గ్రామానికి చెందిన పాడిరైతు తుంకుంట్ల జ్యోతి–సురేందర్ రెడ్డి. కూతురు(విద్య)వివాహానికి కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో కళ్యాణమస్తు పథకంలో భాగంగా పుస్తె మట్టెలు అందజేసిన మేనేజర్ రవీందర్. రూట్ సూపర్వైజర్ చిట్టి వెంకట్రాంరెడ్డి,బాలయ్య. సతీష్ రెడ్డి. శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్స్ అందజేసిన విశ్వకర్మ జిల్లా కన్వీనర్ ఆకుల నాగేశ్వరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 18( మన వార్త ప్రతినిధి )** "పీఎం విశ్వకర్మ యోజన"లి ట్రైనింగ్ పూర్తి చేసుకొన్న అభ్యర్థులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్ లను అందజేసిన లిభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పీఎం లివిశ్వకర్మ యోజన జిల్లా కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు గౌడ్లిభద్రాచలం కో–ఆర్డినేటర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ ఆకుల నాగేశ్వరరావు గౌడ్ మాట్లాడుతూ చేతి వృత్తులను భారతదేశ వ్యాప్తంగా ప్రజలను ప్రోత్సాహపరచటంలో భాగంగా ఈ పథకం అద్భుతంగా వినియోగపడుతుందని అన్నారు ఈ పథకాన్ని జిల్లావ్యాప్తంగా ఉన్న చేతి వృత్తిదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

# సీఎం రాకకు ముమ్మర ఏర్పాట్లు..



**–వేములవాడలో వేగంగా సిద్ధమవుతున్న సభా ప్రాంగణం..**

**–ఉదయం 09.15 గంటలకు జిల్లా వర్యటన మధ్యాహ్నం 01.40 గంటల వరకు..**

**వేములవాడ, నవంబర్ 18 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాకకు వేములవాడ పట్టణంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ నెల 20 వ తేదీన బుధవారం ఉదయం 09.15 గంటలకు జిల్లా పర్యటన మొదలై, మధ్యాహ్నం 01.40 గంటల వరకు (తాత్కాలిక పర్యటన వివరాలు) కొనసాగనుంది. ముందుగా శ్రీ రాజ రాజేశ్వర స్వామి వారి దర్శనం చేసుకున్న అనంతరం ఆలయంలోని కార్యాలయంలో అభివృద్ధి పనులు ఇతర అంశాలపై అధికారులతో చరించనున్నారు. అక్కడి నుంచి వేములవాడ గుడి చెరువు ప్రాంగణంలో సభా ప్రాంగణం వద్ద పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ నేతృత్వంలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నెల 20 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటన సందర్భంగా ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు శాఖల వారీగా చేయాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. సోమవారం సాయంత్రం లోగా హెలీప్యాడ్ సిద్ధం చేయాలని ఆర్ %ఉ% బి శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. షామియానా, బారికేడింగ్ చేసి భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. సానిటేషన్ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్లను ఆదేశించారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లు సమకూర్చాలని, ఒక్కో గ్యాలరీలో మానిటరింగ్ చేసేందుకు ఒక మండల స్థాయి అధికారి ఉంటారని పేర్కొన్నారు. బహిరంగ సభ కోసం బస్సులను సమకూర్చాలని సూచించారు. వీఐపీ, డయాస్, డ్యూటీ, రిసెప్షన్, మీడియా, తదితర పాస్ లను సిద్ధం చేయాలని ఆదేశించారు. గెస్ట్ హౌస్ లో సదుపాయాలు, శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శన ఏర్పాట్లను, భోజన వసతి, ఇతర అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసే ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. అంబులెన్స్, బ్లడ్, నిపుణులైన వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేలా చూడాలన్నారు.

# డీజీపీకి ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదు



**పందిరి సావిత్రమ్మ / యల్లారెడ్డి**

**హుజూర్ నగర్ నవంబర్ 18 (మనవార్త)** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామ నివాసి పందిరి యల్లారెడ్డి భార్య పందిరి సావిత్రమ్మకు వెలిదండ గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 550/ ఆ 3 లో విస్తీర్ణం 20 కుంటలు మరియు 550/ ఆ 8 లో 0.8 గుంటలు మొత్తం 28 గుంటల భూమి కలదు. ఇట్టి భూమిపై హుజూర్ నగర్ జూనియర్ సివిల్ కోర్టు నందు దావా దాఖలు చేయగా కోర్టు వారు శాశ్వత ఇంజక్షన్ ఆర్డర్ జారీ చేసి పోలీస్ ప్రొటక్షన్ కూడా ఇచ్చి రెవెన్యూ, పోలీస్ మరియు కోర్టు అధికారుల సమక్షంలో భూమిని కొలిచి హద్దులు నిర్ధారించి ఇట్టి భూమి పైకి బెల్లంకొండ రాధాకృష్ణ, బెల్లంకొండ మోహన్ రంగాలను వెళ్ళొద్దని ఆదేశించినా కోర్టు ఆదేశాలను ధిక్కరించి సర్వేకు వచ్చిన సర్వే అధికారిపై కూడా దౌర్జన్యం చేశారని తమను చంపుతామని రెండుసార్లు బెదిరించినట్లుగా పేర్కొంటూ గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో 2023 జూలై 13న, డిసెంబర్ 19న ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఇట్టి విషయంపై 2024 జూలై 05న డీజీపీకి ఫిర్యాదు చేయడం జరిగిందని అయినా చర్యలు తీసుకోక పోవడంతో నవంబర్ 13న, మరలా గరిడేపల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందజేయడం జరిగిందని ఎన్ని మార్లు పోలీస్ డిపార్ట్మెంట్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని దౌర్జన్యం చేస్తూ భూమిని ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై కేసులు నమోదు చేయకుండా వారికే వంత పాడుతున్నారని సోమవారం హుజూర్ నగర్ మీడియా ముందు పందిరి యల్లారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పోలీసు అధికారులు చర్యలు తీసుకుని తనకు తన భూమికి రక్షణ కల్పించాలని యల్లారెడ్డి జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు .

## పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయాలి




**–విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి...**

**–పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్..**

**హుజూర్ నగర్ నవంబర్ 18 (మనవార్త)** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం. (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం పది నెలలు గడుస్తున్నా నేటికీ విద్యారంగ సమస్యల మీద దృష్టి పెట్టకపోవడం, విద్యాశాఖ కు ప్రత్యేక మంత్రిని కేటాయించడం లేదని తద్వారా గత కొద్ది సంవత్సరాల నుంచి విద్యా రంగంలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి ఉందని పేర్కొన్నాడు. ఐదు సంవత్సరాల నుంచి పేద విద్యార్థులకు న్యాయబద్ధంగా రావలసిన ఫీజు రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ లను విడుదల చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన జాప్యం చేస్తుందన్నారు. దీనితో పేద విద్యార్థులు ఉన్నత చదువులకు దూరమయ్యే పరిస్థితి ఉందన్నారు. రియంబర్స్మెంట్ రాకపోవడంతో ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులను బలవంతంగా ఫీజులు కట్టెల ఒత్తిడి చేస్తూ వేధింపులకు గురి చేస్తున్నాయన్నారు. రియంబర్స్మెంట్ సకాలంలో విడుదల కాకపోవడంతో స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ మీద ఆధారపడి నడుస్తున్న చిన్న తరహా ప్రైవేటు డిగ్రీ కాలేజీలు మూతకు గురవుతున్నాయన్నారు. కొన్ని బడా డిగ్రీ కళాశాలలు నాన్ దోస్తు కాలేజీలుగా అవతరించి విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ఇంటర్మీడియట్ విద్యా విధానం అంతా కార్పొరేట్ల కబంధహస్తాల్లోకి పోయిందని దీంతో డిగ్రీ విద్య కూడా కార్పొరేట్ల వశమయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇదే జరిగితే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందన్నారు. ఒకపక్క ఏడాది పాలనకు ముందే ఉత్సవాలకు కోట్లాది రూపాయలను వెచ్చిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు మాత్రం మొండి చేయి చూపిస్తుందన్నారు. వెంటనే రియంబర్స్మెంట్,స్కాలర్షిప్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ గురుకుల హాస్టల్ లో సమస్యలు పరిష్కరించే నాథుడే కరువయ్యారన్నాడు. హాస్టల్ విద్యార్థులకు మెస్ ,కాస్మొటిక్ చార్జీలను పెంచామని అంటున్న అవి కూడా సరిపోవని వాటిని డబుల్ చేయాల్సిన అవసరం ఉందని అన్నాడు. హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థలు కళాశాలలు, యూనివర్సిటీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని కట్టడి చేయాలన్నారు. నగరంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరికీ ఉచితంగా బస్సు పాసులను, మెట్రోపాస్ లను ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులు చదువులతో పాటు సామాజిక స్పృహను కలిగి ఉండి ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఇల్లంతకుంట మండలం లో నేడు విద్యుత్ అంతరాయం



**ఇల్లంతకుంట నవంబర్: 18 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రం లో మంగళవారం రోజు 19వ తేదీన సెస్ పరిధిలోని విద్యుత్ అంతరాయం వున్నదని సెస్ ఏఈ నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు. 132 కె.వి సబ్ స్టేషన్ ఇల్లంతకుంట లో టీ.జీ.ట్రాన్స్ కో వారు. మెయింటేనెన్స్ ఉన్నందున దాని పరిధిలో ఉన్న అన్ని 33/11 కే.వీ.సబ్స్టేషన్స్ కు విద్యుత్ అంతరాయం కలదని, ఇల్లంతకుంట మండలం లోని అన్ని గ్రామాలకు రేపు ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని ఏఈ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని పేర్కొన్నారు.

## జితేందర్ రెడ్డి సినిమాను చూసిన ఎమ్మెల్సీ రమణ




**జగిత్యాల, నవంబర్ 18 (మనవార్త ప్రతినిధి సాకేత)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో %బీజేపీ% నాయకులు కి.శే. జితేందర్ రెడ్డి జీవిత చరిత్ర ఆధారంగా తీసిన జితేందర్ రెడ్డి చిత్రాన్ని సోమవారం టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్సీ ఎల్. రమణ ప్రత్యక్షంగా థియేటర్ కి వెళ్లి వీక్షించారు .వారి వెంట బీఆర్ఎస్ రాజకీయ నాయకులు యువకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ డిపో నుండి శబరిమలై ప్రత్యేక బస్సులు




**శంకరపట్నం: నవంబర్ 18(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్ కుమార్)**
హుజురాబాద్ డిపో నుండి శబరిమలై వెళ్లడానికి అయ్యప్ప స్వామి భక్తులకు ప్రత్యేక బస్సులు నడవబడుతున్నాయని హుజురాబాద్ డిపో డిఎం రవీంద్రనాథ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎక్స్ప్రెస్, డీలక్స్, రాజధాని బస్సులలో తగ్గింపు ఛార్జిలతో నడుపబడునని తెలిపారు. ఒక గురుస్వామి తో పాటు ఇద్దరు వంట మనుషులు, ఇద్దరు కన్నె స్వాములు, ఒక లగేజ్ అటెండెంట్ తో కలిపి ఆరుగురికి ఉచిత బస్సు సౌకర్యం కలదని తెలిపారు. ఈ అవకాశాన్ని శంకరపట్నం మండల చుట్టుపక్కల గ్రామాలు వినియోగించుకోవాలని గురుస్వాములకు సూచించారు.

## రిలీజ్ డేట్‌ను అధికారికంగా ప్రకటించిన రిషబ్ శెట్టి




కన్నడ స్టార్ హీరో రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'కాంతారా' దేశవ్యాప్తంగా సూపర్ హిట్ అయింది. దీంతో వెంటనే ఈ సూపర్ హిట్ కు ప్రీక్వెల్‌ను ప్రకటించారు. దీనికి 'కాంతారా: చాప్టర్ 1' అని టైటిల్ పెట్టారు. ప్రస్తుతం ఈ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ ఎప్పుడు విడుదలవుతుందనే ప్రశ్నకు ఇప్పుడు సమాధానం దొరికింది. రిషబ్ శెట్టి 'కాంతారా: చాప్టర్ 1' విడుదల తేదీని సోషల్ మీడియా ద్వారా ప్రకటించి అభిమానులకు శుభవార్త అందించాడు. 'కాంతారా: చాప్టర్ 1' అక్టోబర్ 2, 2025న గ్రాండ్ గా విడుదల కానుంది. 'హొంబాలే ఫిల్మ్స్' బ్యానర్ పై నిర్మాత విజయ్ కిరగందురు భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా కాంతార 2 ను నిర్మిస్తున్నారు. ఈ కోసం హాలీవుడ్ స్టంట్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ షూటింగ్ ప్రస్తుతం కుందాపూర్‌లో జరుగుతోంది. ప్రస్తుతం రిషబ్ శెట్టి ఈ పైనే దృష్టి సారించాడు. కాగా భారీ బడ్జెట్‌తో 'కాంతారా : చాప్టర్ 1' సిద్ధమవుతోంది. చాలా రోజుల పాటు షూటింగ్ జరుగుతుంది. అలాగే ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుంది. ఇన్ని కారణాల వల్ల విడుదలకు చాలా నెలలు పడుతుంది. వచ్చే ఏడాది అక్టోబర్ 2న 'కాంతారావు: చాప్టర్ 1'ని విడుదల చేయాలని రిషబ్ శెట్టి, చిత్ర బృందం నిర్ణయించింది. కాంతారా ' మొదట కర్ణాటకలో మాత్రమే విడుదలైంది. తర్వాత ఇతర రాష్ట్రాల నుంచి డిమాండ్ రావడంతో వివిధ భాషల్లోకి డబ్ చేసి విడుదల చేశారు. 'కాంతారా: చాప్టర్ 1' చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు రిషబ్ శెట్టి తెలిపారు. ఈ మూవీ నుంచి అప్‌డేట్‌లు తెలుసుకోవాలని అభిమానులు ఎదురుచూస్తున్నారు.

## వల్భాపూర్ లో దివ్యాంగులకు ఆర్టీసీ బస్సు పాస్ ల పంపిణీ..



**వీణవంక, నవంబర్ 18( మన వార్త):**
వీణవంక మండలం వల్భాపూర్ గ్రామంలో యువ నేత ఎట్టెవ్ మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులకు బస్సు పాసుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ డిపో మేనేజర్ రవీంద్రనాథ్ హాజరై,80 మంది దివ్యాంగులకు బస్సు పాసులు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులలో 50 శాతం సబ్సిడీతో రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూ,ప్రతి ఏటా బస్సు పాసులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. సురక్షితమైన రవాణా సౌకర్యం కోసం, ఆర్టీసీ బస్సులలో ప్రయాణించాలని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సూపర్ లగ్జరీలలో లేదని, కావున సూపర్ లగ్జరీ బస్సులలో కూడా 50 శాతం సబ్సిడీతో ఆర్టీసీ బస్సులలో దివ్యంగులు ప్రయాణించవచ్చునని, ఆర్టీసీ లాభాల బాటలు ప్రయాణించడానికి, ప్రజలందరూ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి మీ గమ్యాన్ని సురక్షితంగా చేరాలన్నారు. దివ్యాంగులకు బస్సు పాస్ ల కోసం హుజురాబాద్ వెళ్లకుండా వల్భాపూర్ గ్రామంలో అందించడానికి ఏర్పాట్లు చేసిన, మహేష్ యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం దివ్యాంగులు మాట్లాడుతూ.. దివ్యాంగులకు శ్రమ లేకుండా ఊర్లో బస్సు పాసులు అందజేయడానికి సహకరించిన మహేష్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. డిపో మేనేజర్ రవీంద్రనాథ్ కు దివ్యంగులు శాలువాతో ఘనంగా సన్మానించి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిపో సిబ్బంది ఎస్ టి ఐ సారయ్య , సూపర్వైజర్ సాయి చరణ్ , హరీష్ ఉద్యోగి తాళ్లపల్లి శ్రీనివాస్, మారముల కొమురయ్య, దొమ్మటి రాయమల్లు, కామెడీ శ్రీపతి రెడ్డి, న్యాలి సంపత్, సత్యనారాయణ, గ్రామ ప్రజలు, దివ్యంగులు పాల్గొన్నారు.

## వెలమ సంక్షేమ మండలి కోశాధికారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ ఎల్. రమణ



**జగిత్యాల నవంబర్ 18 (మనవార్త ప్రతినిధి ,సాకేత)**
జగిత్యాల జిల్లా కేంద్రంలో వెలమ సంక్షేమమండలి కార్యవర్గం నూతనంగా ఏర్పాటు చేయబడినందున అందులో జగిత్యాల పట్టణ నాయకులు,వెలమ సంక్షేమ మండలి కోశాధికారి వేన్నమనేని కృష్ణారావు జన్మదిన సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్సీ ఎల్.రమణ గారి నివాసంలో ఎమ్మెల్సీ ఎల్ .రమణ శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షులు అయిల్నేనీ సాగర్ రావు,ఓరుగంటి ప్రభాకర్ రావు,గుండేటి శ్రీధర్, వొళ్ళల గంగాధర్,దయ్యాల మల్లారెడ్డి,పులి మల్లేశం గౌడ్,బుర్ర శ్రీధర్ గౌడ్,కుడిక్యాల సర్వేశ్వర్, అజ్జర్,ఇమ్రాన్,గంగిపెల్లి పవన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూర్ మండలం రోడ్లో చిరుత విహారం



**జగిత్యాల ,నవంబర్ 18 (మన వార్తా ప్రతినిధి సాకేత)**
ఆదివారం రోజు రాత్రి ఉట్నూరు మండలం ఎక్స్ రోడ్లో చిరుత సంచరిస్తున్నట్లు అటువైపుగా వెళ్తున్న ప్రయాణికులు ఎదురుగా రోడ్డు దాటుతున్న చిరుతను చూసి భయభ్రాంతులకు గురైనారు.ప్రయాణికుల ముందు నుంచి చిరుత రోడ్డు దాటడం అక్కడున్న ప్రజల భయానికి కారణమైంది. ఇందులో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు కానీ రాత్రి అటువైపుగా వెళ్తున్న ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని అక్కడి నివాసలు సూచన చేస్తున్నారు.

## పుష్ప ది రూల్ ట్రైలర్ వేరే లెవెల్
## బన్నీ అంటే ఫైర్ అనుకుంటివా వైల్డ్ ఫైర్




బన్నీ సుకుమార్ కాంబినేషన్ లో తెరకెక్కిన పుష్ప ది రైజ్ బాక్సాఫీస్ వద్ద ఏ రేంజ్ లో హిట్ గా నిలిచిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నార్త్ బెల్ట్ లో సైతం పుష్ప ది రైజ్ కలెక్షన్ల విషయంలో సంచలనాలను సృష్టించింది. ఈ సినిమాకు సీక్వెల్ గా తెరకెక్కిన పుష్ప ది రూల్ ఈ ఏడాది డిసెంబర్ నెల 5వ తేదీన 11500 స్క్రీన్లలో రిలీజ్ కానుంది. థియేట్రికల్, నాన్ థియేట్రికల్ హక్కులతో పుష్ప2 మూవీకి ఏకంగా 1000 కోట్ల రూపాయలకు పైగా బిజినెస్ జరిగింది. 168 సెకన్ల నిడివితో విడుదలైన పుష్ప2 ట్రైలర్ కు ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తోంది. "పుష్ప అంటే పేరు కాదు పుష్ప అంటే బ్రాండ్ ", "శ్రీవల్లి నా పెళ్లాం.. పెళ్లాం మాట మొగుడింటే ఎట్టా ఉంటాదో ప్రపంచానికి చూపిస్తా" డైలాగ్స్ ట్రైలర్ కు హైలెట్ గా నిలిచాయి. ఫహద్ ఫాజిల్ పాత్రను పవర్ ఫుల్ గా చూపించడంతో పాటు పార్టీ ఉంది పుష్పా అంటూ చెప్పిన డైలాగ్ ఆకట్టుకుంది. దర్శకుడు సుకుమార్ ప్రతి షాట్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నారని భోగట్టా. యాక్షన్ సీక్వెన్స్ లు సినిమాకు హైలెట్ గా నిలవనున్నాయి. "పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా ఇంటర్నేషనల్" అనే డైలాగ్ నెక్స్ట్ లెవెల్ లో ఉంది. త్రీడీ, 4.డీ.ఎక్స్, డీ బాక్స్ ఫార్మాట్లలో సైతం ఈ సినిమా విడుదల కానుంది. బన్నీకి పుష్ప ది రూల్ సినిమాతో మెమరబుల్ హిట్ ఖాయమని కామెంట్లు వినిపిస్తున్నాయి. నెక్స్ట్ లెవెల్ స్క్రిప్ట్ లను ఎంచుకుంటున్న బన్నీ తను హీరోగా తెరకెక్కిన ప్రతి సినిమా సంచలనాలు సృష్టించేలా ప్లాన్ చేసుకుంటున్నారు. పుష్ప ది రూల్ మూవీలో స్మగ్లింగ్ షాట్స్ సైతం కొత్తగా ఉండనున్నాయని ట్రైలర్ తో అర్థమవుతోంది. సీక్వెల్ లో జగపతిబాబుతో పాటు మరి కొందరు కొత్త నటులు భాగం కానున్నారు. పుష్ప ది రూల్ ఈ ఏడాది బిగ్గెస్ట్ హిట్ కావడం పక్కా అని ఫ్యాన్స్ కామెంట్లు చేస్తున్నారు.